











# తెనాలి పురపాలక సంఘం, చారిత్రక భవనానికి వీడ్కోలు

## తెనాలి ప్రజల బరువు బాధ్యతలు మోసిన భవనం...

## 100+ ఏళ్ల చరిత్రకు నేడు వీడ్కోలు!

# THANK YOU



- **100+ ఏళ్ల ఘన చరిత్ర:** 1909లో ప్రారంభమై, శతాబ్దానికి పైగా తెనాలి అభివృద్ధిలో మార్గదర్శిగా నిలిచింది.
- **చారిత్రక వారసత్వం:** తరతరాల ప్రజలకు సుపరిచితమైన ఈ భవనం, తెనాలికి ఒక ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.
- **ప్రజా సేవల కేంద్రం:** పుట్టుక, పెండ్లి, వ్యాపారం, ఆనందాలు... అన్నింటికీ సాక్షిగా ప్రజల జీవితాల్లో భాగమైంది.
- **వ్యాపారాలకు ఆధారం:** గ్రౌండ్ ఫ్లోర్ షాపులు, చిన్న వ్యాపారులతో ఎన్నో కుటుంబాలకు జీవనాధారంగా నిలిచింది.
- **నగర జీవన హృదయం:** పట్టణపు జనసందడి, రద్దీ, సంస్కృతి, ఉత్సవాలు... తెనాలి జీవనానికి ప్రతిబింబం.
- **కొత్త తరానికి కొత్త రూపం:** మారుతున్న కాలానికి అనుగుణంగా పాత కట్టడాన్ని తొలగించి, నూతన భవనానికి ఆహ్వానం.

### మన చారిత్రక వారసత్వం

- 1909లో తెనాలి పురపాలక సంఘం సిర్పడి, ప్రజా పరిపాలనకు పునాది వేసింది.
- తెనాలి గర్వకారణం: శతాబ్దానికి పైగా తెనాలికి ఒక ప్రత్యేక గుర్తింపుగా, గర్వకారణంగా నిలిచింది.
- ఒక ఐకానిక్ ల్యాండ్‌మార్క్: తరతరాలుగా పట్టణ నడిబొడ్డున నిలిచిన ఈ భవనం ఒక ఐకానిక్ చిహ్నం.

### ఒక చరిత్రకు ఘన వీడ్కోలు

- ప్రజా బరువు బాధ్యతలు: ప్రజా సమస్యలు, అవసరాలు, అభివృద్ధి పనులను మోసిన ప్రజా సేవా వేదిక.
- స్థానిక ఆర్థికానికి దోహదం: గ్రౌండ్ ఫ్లోర్ దుకాణాలు, చిన్న వ్యాపారాలకు ఆర్థికంగా దోహదపడిన ఆధారం.
- భవిష్యత్తు వైపు అడుగు: పాత భవనానికి వీడ్కోలు పలికి, ఆధునిక, సుసంపన్నమైన, సమర్థ పరిపాలనకు నూతన అడుగు.

భవనం కనుమరుగైనా... జ్ఞాపకాలు మాత్రం అమృతం! ❤ Tenali Andhraparis





Edited, Printed and Owned by L.Venkateswara Rao, LIC Office Road, D.No. 22-6-47, Kothapet, Tenali. Ph : 226126, Printed at Gayatri Printers, Main Road, Tenali

# సినీ వినోదం

ప్రేక్షకులు ఇప్పుడు సినిమాల్ని ఆస్వాదించే తీరు చాలా మారిపోయింది. హీరోయిజం, యాక్షన్ లాంటి విషయాల్లో సాధారణ విసయాలు బొత్తిగా ఆపడం లేదు. ఏంచేసినా సరే ఇంతకు మంచి అనేట్లుగా ఉండాల్సిందే యానిమల్‌లో హీరో ఒక్కడే ఒంటి చేత్తోవందలాది మంది శత్రువుల్ని ఎడాపెడా నరికి పారేస్తాడు. తెరపై నెత్తుటి వరదపారిస్తాడు. కిల్‌లోనూ అంతే హీరో ఒక్కడే అడ్డంవచ్చిన విలనులందర్ని ఊచకోత కోసేస్తాడు. రైల్లో రుధిర వర్షం కురిపిస్తాడు ఈ స్థాయి హింస ఒక వర్గం ప్రేక్షకులకు అంతగా రుచించక పోవచ్చు కానీ, యాక్షన్ సినీ ప్రియులు మనసారా ఆస్వాదించారు. ఆ చిత్రాలకు వసూళ్ళ వర్షం కురిపించి భారీ విజయాలను తెలుగులో ఈ స్థాయికి ఓవర్ ది బోర్డ్ యాక్షన్ చిత్రాలు అరుదుగానే కనపించేవి కాని, ఇప్పుడీ ట్రెండ్‌ను తెలుగు చిత్ర సీమ కూడా అనుసరించే ప్రయత్నం చేస్తోంది గేదాది అల్లు అర్జున్ నుంచి వచ్చిన పుష్ప 2 బాక్సాఫీస్ ముందు బిహారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిఉందే. అందులో పతాక ఘట్టాల్లో మహాకాళి అవతారంలో బన్నీ విజృంభించిన తీరు. శత్రువుల్ని కత్తితో కండగా చీల్చి చెండాడిన విధానం మాస్ ప్రేక్షకులని విశేషంగా ఆకట్టుకుంది ఆ ఎపిసోడ్ చిత్ర విజయంలో కీలక పాత్ర పోషించింది. అంతకుముందు కథా నాయకుడు ప్రభాస్ సలార్‌తో వెండితెరను ఎరుపెక్కించారు. అందులో ఖాసేరమ్మ కొడుకులా ప్రభాస్ సృష్టించిన రక్తపాతం చేసిన యాక్షన్ హంగామా యాక్షన్ ప్రియుల్ని మురిపించింది. ఇప్పుడీ సినిమాకి కొనసాగింపుగా సలార్2 రావాల్సి ఉంది మరి దాంట్లో ప్రభాస్‌తో ప్రశాంత్ నీల్ ఇకెంతటి రక్తపాతం సృష్టిస్తాడో తెలియాలంటే ఇంకొన్నాలు వేచి చూడాలి. ఇక ప్రభాస్ ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ చేయనున్న సంగతి తెలిసిందే. పవర్ ఫుల్ పోలీసు కథాంశంతో ముస్తామబు కానున్న ఈ చిత్రం కూడా యానిమల్ తరహాలోనే వైల్డ్ యాక్షన్‌తో నిండి ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా ఈ ఏడాది ద్వితీయార్థంలో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది.

దసరా సినిమాతో తనలోని వైల్డ్ యాక్షన్ కోణాన్ని సినీ ప్రియులకు రుచి చూపించారు. కథానాయకుడు నాని, ఇప్పుడాయన ఇంతకు మించిన హింసాత్మక యాక్షన్ చిత్రాన్ని హిట్ ది థర్డ్‌కేస్ రూపంలో ప్రేక్షకులకు చూపించేందుకు సిద్ధమవుతున్నారు. విజయవంతమైన హిట్ ఫ్రాంచైజీలో భాగంగా థైలేక్ కొలను తెరకెక్కించిన ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లరిది. నాని ఇందులో అర్జున్ సర్కార్ అనే శక్తివంతమైన పోలీస్ పాత్రలో మునుపెన్నడూ చూడని రీతిలో కనిపించనున్నారు. దీంట్లో ఆయన శత్రువుల్ని వేటాడే తీరు, ఈ క్రమంలో సృష్టించే హింస, రక్తపాతం ఏ స్థాయిలో ఉండనున్నాయో ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్లతో అందరికీ అందరికీ అర్థమైంది. ఇందుకు తగ్గట్టుగానే సెన్సార్ బోర్డ్ దీనికి ఏ సర్టిఫికెట్ అందించిన సంగతి తెలిసిందే. చిత్ర బృందం కూడా పిల్లలు, సున్నిత మనస్కుల్ని ఈ సినిమాకి దూరంగా ఉండాలనికో రుతోంది. మరి ఈ చిత్రంలో నానిచేసే హింసాకాండ ఇంకే స్థాయిలో ఉండనుందో తెలియాలంటే కొన్ని రోజులు వేచిచూడక తప్పదు. ఈ సినిమా తర్వాత నాని శ్రీకాంత్ ఓదెల కలయికలో ది ప్యారడైజ్ అనే ఓ భారీ పీరియాడిక్ డ్రామా చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. ఇది కూడా దసరాకు మించిన వైల్డ్ యాక్షన్‌తోనే సినీ ప్రియుల్ని అలరించనున్నట్లు సమాచారం.

## ఆహారంతో ఆరోగ్యం

### బీన్స్‌లో ఎన్నిలాభాలు ఉన్నాయో



**నా**లుగైదు దశాబ్దాల క్రితం నాటి సంగతి. పిల్లలు ఆకలి అంటే కాసిని ఉలవల్నో బొబ్బర్లనో ఉడికించి పెట్టేవారు. ఇలా ఉడికించిన గింజల్నే గుగ్గిళ్ళు అని పిలిచేవారు. దాంతో ఆకలి తీరడంతో పాటుబలంగానూ ఉండేవారు. చలికాలంలో కాచేబిక్కుడు, గ్రీన్‌బీన్స్‌కూరలతోపాటు అనప, అలసందలు గింజల్ని కూరల్లో ఎక్కువగా వాడుతుంటారు. వీటిని ఉడికించుకుని గుగ్గిళ్ళు రూపంలో తింటారు. మనం చిక్కుడు గింజల్ని వాడినట్లే ఉత్తరాదిన రాజ్మాగా పిలిచే కిడ్నీ బీన్స్‌తోనే ఎక్కువగాకూరలు చేస్తుంటారు. కూరగాయగా వాడే గ్రీన్ బీన్స్ ముదిరాక వలిచినవే కిడ్నీ లేదా రాజ్మా బీన్స్. నిజానికి బీన్స్‌లో మనకుతెలియని రకాలెన్నో, ఫవా, నేవీ, లిమా, క్రాన్‌బెర్రీ, పింటో, డ్రాగన్ టంగ్ గుడ్ మదర్, కాలిప్సో, రాటిల్ స్నేక్, వెల్వెట్, స్కాట్లైట్ రన్నర్, బటర్ బీన్స్... ఇలా 400 రకాలు ఉన్నాయి. పప్పుధాన్యాలలో మాదిరిగానే బీన్స్‌లోనూ ప్రోటీన్ శాతం ఎక్కువ. మాంసాహారం తినని వాళ్ళకి ఇవి ఎంతో బలవర్ధకమైన ఆహారం. శరీరానికి అవసరమైన అమైనోఆమ్లాల్లో చాలావరకూ వీటిల్లో లభిస్తాయి. దాదాపుగా అన్ని రకాల్లోనూ కప్పు బీన్స్‌కి సుమారు 15 గ్రా. ప్రోటీన్ లభిస్తుంది. ఎర్ర రక్త కణాల పనితీరుని మెరుగుపరిచే ఫోలెట్ కూడా వీటిల్లో పుష్కలంగా ఉంటుంది. బీన్స్‌లోని పాలీఫినాల్స్‌కి శరీరానికి హాని కలిగించే ఫ్రీ రాడికల్స్‌ను అడ్డుకునే శక్తి ఉంటుంది. ఎరుపురంగు రాజ్మా, పింటో రకాల్లో బెర్రీల్లో కన్నా ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయట. ఇంకా ఐరన్, సెలీనియం, పొటాషియం, మెగ్నీషియం... వంటి పోషకాలు చాలానే ఉన్నాయి. క్రమం తప్పకుండా ఏదో బీన్స్ తీసుకునేవాళ్ళలో హృద్రోగ సమస్యలు తక్కువగా ఉంటాయని అనేక పరిశోధనల్లో తేలింది. పీచు ఎక్కువగా ఉండటం వల్ల బీన్స్ తినేవాళ్ళలో బీపీ కొలెస్ట్రాల్‌సమస్యలూ తక్కువే అంటున్నారు శాస్త్రవేత్తలు. వీటిల్లోని యాంటీ ఆక్సిడెంట్లు ప్రేగు క్యాన్సర్ పోరాడినట్లు కొన్ని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. రోజువారీ ఆహారంలో బీన్స్ తినే వాళ్ళలోరొమ్ము, పొట్ట, మూత్రపిండాలు, ప్రొస్టేట్ క్యాన్సర్ రాకుండా ఉంటాయట. రక్తంలో చక్కెర నిల్వల్ని నియంత్రించే గుణం వల్ల మధుమేహులకి ఇవి మంచివే అంటున్నారు. ముఖ్యంగా కొద్దిగా బీన్స్‌ని తినడం వల్ల పొట్ట త్వరగా నిండిపోయి ఆకలి వేయదు. అరకంగాకూడా ఊబకాయాన్ని నియంత్రించవచ్చు.

అత్యాధునిక వసతులతో స్వాగతం పలుకుతుంది

NV Ads Venkateswarao's

గ్రాండ్ అదితి

AC ROOMS 'n' BANQUETS

24 గంటలు లిఫ్ట్ ◆ బొటెక్ ఫంక్షన్‌హాల్స్ ◆
ఎగ్జిబిషన్ సేల్స్ హాల్ ◆ హాట్‌వాటర్ సౌకర్యం ◆
విశాలమైన ఏసి రూమ్స్ ◆

కె.జె.ఆర్. టవర్స్,
అష్టలక్ష్మిగుడి ఎదురు వీధి, కొత్తపేట, తెనాలి

Phones : 08644–222125, 222126, 83338 85226

